విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 05 జులై 2025 8 పేజీలు

అరుణ పతాక రెప రెపలు...

- నేటి నుంచి మూడు రోజుల పాటు సీపీఐ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలు
- రాష్ట్ర అగ్ర నాయకులు రాక
- జయప్రదం చేయండి : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: భారతకమ్యూనిస్టుపార్టీ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభల సందర్భంగా చింతలపూడి పట్టణం ఎరుపెక్కింది. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో సీపీఐ తోరణాలు ఏర్పాటు చేశారు.పట్టణంలోని పాత బస్టాండ్,ఫైర్ స్టేషన్ సెంటర్‌తో పాటుగా అన్ని ప్రధాన కూడళ్లు అరుణ కాంతులతో మెరుస్తున్నాయి. తోరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.జిల్లా వ్యాప్తంగా ఏలూరు నగరంతో పాటు అన్ని కేంద్రాల్లో సందడి కనిపిస్తోంది. సీపీఐ ఏలూరు జిల్లా కార్యాలయంతో పాటు చింతలపూడి పట్టణ కార్యాలయంలో సందడి నెలకొంది.కార్మికులు,కర్షకులు తమ ప్రాంతాల్లో ప్రత్యేకంగా మహాసభ తోరణాలు,జెండాలతో అలంకరించారు. జిల్లా వ్యాప్తంగా మహాసభల ప్రత్యేకతను కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

నేడు మహాసభ ప్రారంభం

సీపీఐ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలు శనివారం మధ్యాహ్నం గం.2.30 ర్యాలీతో ప్రారంభం కానున్నాయి. ర్యాలీ అనంతరం నగరంలోని చెలికాని గార్డెన్స్ లో సోదెం వెంకటేశ్వరరావు ప్రాంగణంలోని మాదాసు శేషగిరిరావు వేదికపై బహిరంగ సభ జరుగుతుంది. నిపుణులైన ▶మిగతా 2లో..

అల్లూరి...మహోన్నతశక్తి

జయంతి ఉత్సవంలో కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం అల్లూరి సీతారామరాజు 128వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి కలెక్టర్ కె. వెట్రిసెల్వి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశం కోసం, ప్రజల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్య పోరాటం కోసం అలుపెరుగని కృషి చేసిన స్వాతంత్ర్య సమర యోధుడు, ▶మిగతా 2లో..

కాగితాలకే పరిమితమవుతున్న ప్రజాస్వామ్యం, లౌకిక వ్యవస్థ

సీపీఐ పెద్దాపురం పట్టణ మహాసభలో తాటిపాక మధు

విశాలాంధ్ర - పెద్దాపురం : అతి పెద్ద ప్రజాస్వామ్యం, లౌకిక వ్యవస్థ ఇవన్నీ కాగితాలకే పరిమితమయ్యాయని, నేడు ధన ప్రజాస్వామ్యంలో బ్రతుకుతున్నామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు అన్నారు. పెద్దాపురం పట్టణ సీపీఐ 18వ మహాసభ శుక్రవారం హమాలి యూనియన్ కార్యాలయంలో వై. రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. కార్పోరేట్ వ్యవస్థలకు కొమ్ము కాస్తూ ప్రజల నెత్తిన భారాలు మోపుతున్నాయన్నారు. చింతపల్లి, నర్సీపట్నం, విశాఖ మన్యం ప్రాంతాల్లో అమాయక గిరిజనులను దోచుకుంటున్న బ్రిటీష్ అధికారుల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ మాట్లాడుతూ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ఈ నెల ఐదవ తేదీన చేపట్టిన సీపీఐ రాష్ట్ర వ్యాప్త నిరసనలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 16,17 తేదీల్లో సామర్లకోటలో నిర్వహించే కాకినాడ జిల్లా మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చెయ్యాలని కోరారు. తొలుత అల్లూరి జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్య దర్శిగా వై.రామకృష్ణతో పాటు మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు త్రిమూర్తులు, శ్రీను, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి జీవితం స్ఫూర్తిదాయకం

కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128 జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పి. ప్రశాంతి, ఇతర అధికారులతో కలిసి అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "ఆంధ్రుల గర్వకారణంగా నిలిచిన అల్లూరి సీతారామరాజు 1897 జూలై 4న పుట్టి, యువకుడిగా స్వాతంత్ర్య పోరాటంలో అడుగుపెట్టి, బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి నిలిచిన యోధుడు అన్నారు. ఆయన జీవితం, పోరాటాలు ఈ తరం ప్రజలకు గొప్ప స్ఫూర్తిదాయకమని తెలిపారు. విధి నిర్వహణలోనూ, ప్రజాసేవలోనూ అల్లూరి స్ఫూర్తిని అనుసరించాలని పేర్కొన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, డిఆర్వో టి. సీతారామ మూర్తి, ▶మిగతా 2లో..

చెత్త కనిపిస్తే పెనాల్టీ

నగరంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -భీమవరం: శుక్రవారం వేకువజామునే కలెక్టర్ చదలవాడ నాగరాణి పట్టణంలోని రోడ్లు మీద ప్రత్యక్షం కావడంతో మున్సిపల్ అధికారుల్లో అలజడి ఏర్పడింది. సుమారు రెండు గంటల పాటు పట్టణంలోని ప్రధాన రహదారులు, వాణిజ్య సముదాయ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు.

రోడ్ల పైన, వాణిజ్య సముదాయాలు, హోటల్స్, తోపుడు బళ్ళు ముందు చెత్తను వేస్తే చర్యలు తప్పవని సంబంధిత యాజమాన్యాలకు కలెక్టర్ తెలియజేశారు. ప్రతి ఒక్కరు డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకుని చెత్తను ▶మిగతా 2లో..

అల్లూరి పోరాట పటిమ యువతకు ఆదర్శం

విశాలాంధ్ర -తణుకు: స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటపటిమ, ఉద్యమ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పేర్కొన్నారు. మన్యం విప్లవవీరుడు అల్లూరి 128 వ జయంతి సందర్భంగా శుక్రవారం తణుకు వీరనారాయణ థియేటర్ సెంటర్లో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి సీపీఐ తణుకు పట్టణ సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ దేశంలో బ్రిటిష్ వలసపాలన అంతానికి, దేశ స్వాతంత్ర్య సముపార్జనకు మొక్కవోని దీక్షతో ఎనలేని ధైర్యసాహసాలతో పోరాడి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. చింతపల్లి, నర్సీపట్టణం, విశాఖ మన్యం ప్రాంతాల్లో అమాయక గిరిజనులను దోచుకుంటున్న బ్రిటీష్ అధికారుల అరాచకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరచి వారికి యుద్ధ విద్యలు నేర్పించి గెరిల్లా యుద్ధపద్ధతుల్లో బ్రిటిష్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు సాగించిన విప్లవ యోధుడు అల్లూరి అన్నారు. అల్లూరి ఆశించిన సమాజ స్థాపనకు పూనుకోవడమే మనం అల్లూరికి అర్పించే నిజమైన నివాళి అంటూ భీమారావు పేర్కొన్నారు. ప్రముఖ కవి వీయస్వీ ప్రసాద్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ వలస పాలన అంతానికి, మన్యం ప్రాంత గిరిజనుల హక్కుల కోసం సాగించిన పోరాటం అనన్యసామాన్యం, అనితర సాధ్యమన్నారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి, సీపీఐ నాయకులు డీవీఎన్ హనుమంతరావు, గుబ్బల వెంకటేశ్వరరావు, బండి సత్యనారాయణ, బొద్దాని మురళి, నూనె రాధాకృష్ణ, బొద్దాని కృష్ణ కిషోర్, అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వైసీపీ లింగపాలెం మండల అధ్యక్షుడిగా శాంతారావు

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండల వైసీపీ అధ్యక్షునిగా అన్నపనేని శాంతా రావును పార్టీ అధిష్టానం నియమించింది. అయ్యపరాజు గూడెంకు చెందిన ఈయన గతంలో సర్పంచుతో పాటు వివిధ పదవులు నిర్వహించారు. నూతన కమిటీలలో భాగంగా ఈయనను మండల పార్టీ అధ్యక్షునిగా అధిష్టానం నియమించడం పట్ల ఈయన వర్గీయుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది.

రోగులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర -కైకలూరు: వంగవీటి మోహనరంగా జన్మదినం సందర్భంగా స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో రంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కటింగ్ చేసి అందరికీ పంపిణీ చేశారు. తనంతరం కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో

పేషెంట్లకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్లో అన్న సమారాధన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, కైకలూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబీ),కైకలూరు గ్రామ ఉపసర్పంచ్ కె.వి.ఎన్.ఎం. నాయుడు, జనసేన వీర మహిళ తోట లక్ష్మీ,వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ, తులసి పూర్ణచంద్రరావు (పూర్ణ),పెరుగు నాగరాజు, మెడికల్ షాప్ కృష్ణ, కటికిన రఘు,పుప్పాల సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

పెనాల్టీ (1వ పేజీ తరువాయి)

వేసుకోవాలని, మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు వారికి అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు పారిశుద్ధ్య నిర్వహణకు ఖర్చు చేస్తున్నదని, ఇష్టం వచ్చినట్లు చెత్త వేస్తే సహించేది లేదన్నారు. ఎక్కడ చెత్త కనిపించినా ఫోటో తీసి, పెనాల్టీ విధించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. భీమవరం జిల్లా ముఖ్య కేంద్రం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, దేశ విదేశాల్లో భీమవరానికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, మనం చెత్తతో నింపివేస్తే భీమవరం పట్టణ గొప్పతనాన్ని మనమే దెబ్బతీసిన వారమవుతామన్నారు. జిల్లా ఆక్వా రంగానికి ప్రసిద్ధిగాంచడంతో ఎంతోమంది భీమవరంనకు వచ్చి వెళుతూ ఉంటారని వారు పట్టణాన్ని పరిశుభ్రమైన పట్టణంగా చెప్పుకునే అంత గొప్పగా పారిశుద్ధ్య నిర్వహణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలన్నారు. అనంతరం బుధవారం మార్కెట్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఆహార పదార్థాల రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు వాష్ ఏరియాను, ఫ్లోర్ను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, ఎంహెచ్ఓ ఆర్.సోమశేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు తనిఖీల్లో ఉన్నారు.

మహోన్నతశక్తి (1వ పేజీ తరువాయి)

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ధైర్యం, త్యాగనిరతి, నిరాడంబరత తరతరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి ఎన్ఎస్ కృపావరం,కలెక్టరేట్ పరిపాలనాధికారి నాంచారయ్య, కలెక్టరేట్ వివిధ విభాగాల్లోని సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గాల అభివృద్ధిపై కార్యాచరణ సిద్ధం చేయాలి

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లాలో వృద్ధిరేటు లక్ష్యాల సాధన దిశగా నియోజకవర్గాల అభివృద్ధిపై నిబంధనలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం అధికారులు, నియోజకవర్గాల అభివృద్ధి విజన్ ప్లాన్ రూపొందించే సిబ్బందితో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్-2047 యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లా, నియోజకవర్గాల విజన్ డాక్యుమెంట్లు రూపొందించినట్టు తెలిపారు. జిల్లాలో విస్తృతంగా లభిస్తున్న వనరులు, ఆహార,ఉద్యానవన రంగాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు,

జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అనుకూల పరిస్థితులు, తదితర అంశాలను ప్రణాళికలో పొందుపరచినట్టు తెలిపారు. సమావేశంలో సిపిఒ వాసుదేవరావు, డిఆర్డిఏ పీడీ విజయరాజు, సమగ్రశిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ పంకజ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి గోవిందరాజులు ప్రభృతులు పాల్గొన్నారు.

స్ఫూర్తిదాయకం 1వ పేజీ తరువాయి)

సిపివో ఎల్.అప్పల కొండ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కెఎన్ జ్యోతి, ఇతర శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు హాజరై అల్లూరి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

రెపరెపలు (1వ పేజీ తరువాయి)

కళాకారులు కష్టపడి నిర్మించిన వేదిక ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. మహాసభల సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద నివాళి, పతాక ఆవిష్కరణ జరగనున్నాయి. ఈ మహాసభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు, పార్టీ ఏలూరు జిల్లా ఇన్చార్జి అక్కినేని వనజ, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్, ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య హాజరవుతారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు, సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య, సిపిఐ చింతలపూడి మండల కార్యదర్శి తొర్లపాటి బాబు, ముఖ్య అతిథులకు ఆహ్వానం పలకనున్నారు. రెండవ రోజు ఎర్రగుంట పల్లిలోని రాధా గార్డెన్స్లో కారుమూడి సత్యనారాయణ రెడ్డి ప్రాంగణంలోని బత్తుల వెంకటేశ్వరరావు వేదికపై ప్రతినిధుల సభ జరుగుతుంది. ఈ ప్రతినిధుల సభకు సుమారు 200 మంది హాజరు కానున్నారు. మూడవరోజు ప్రతినిధుల సభలో పలు తీర్మానాలు, భవిష్యత్తుపై కార్యాచరణ రూపొందించిన అనంతరం నూతన కమిటీ ఎన్నికతో మూడవరోజు మహాసభ ముగుస్తుంది.

మహాసభలు జయప్రదం చేయండి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్

ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలు జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య

పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు ఏరియా సమితి సమావేశం బళ్ల కనకదుర్గారావు అధ్యక్షతన ఆర్.ఆర్.పేట స్ఫూర్తి భవన్లో శుక్రవారం నిర్వహించారు. దేగా ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్ళ వార్షికోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో సంస్థాగతమైన మహాసభలు నిర్వహించుకోవడం ఆనందదాయకమని అన్నారు. మూడు రోజుల పాటు చింతలపూడి మండలంలో జరిగే ఏలూరు జిల్లా రెండవ మహాసభలు జయప్రదం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరు హేమ శంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మీ ఇందిర మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు జిల్లా రెండో మహాసభలు జయప్రదానికి ఏలూరు నుండి అధిక సంఖ్యలో పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, కార్మిక సంఘాలు,ప్రజా సంఘాల నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కొల్లూరి సుధారాణి, గొర్లి స్వాతి, ఎంఏ హకీం, కొండేటి రాంబాబు,కొంపల్లి కృష్ణమాచార్యులు, కాటూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి: సీపీఐ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలు ఈనెల 5,6,7 తేదీల్లో పట్టణంలో జరుగుతున్నాయని ఈ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు.స్థానిక సీపీఐ పట్టణ కార్యాలయంలో జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం

అధ్యక్షులు మామిళ్లపల్లి వసంతరావు అధ్యక్షతన విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ చింతలపూడి మండలానికి ఘనమైన చరిత్ర ఉందన్నారు. 84 సంవత్సరాల క్రితం సీపీఐ ఆవిర్భవించిందన్నారు. శనివారం వేలాది మందితో ప్రదర్శన నిర్వహించి, బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రతినిధుల సభ ఎర్రగుంటపల్లి గ్రామంలో రాధా గార్డెన్స్ లో రెండు రోజులపాటు జరుగుతుందన్నారు. పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం అందించి వారికి మెరుగైన సౌకర్యాలు అందించాలని వారికి ఉపాధి కల్పించి ప్యాకేజీ ఇచ్చి వెలుగులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని దెబ్బతీయటమే లక్ష్యంగా పెట్టుకుందని 1,06,606 కుటుంబాలకు పరిహారం అందించాల్సి ఉండగా కేంద్రం 20వేల కుటుంబాలకు పరిహారం అందించి చేతులు దులుపుకుందన్నారు. వసంత రావు మాట్లాడుతూ చింతలపూడిలో జరిగే ద్వితీయ మహాసభ వలన స్థానిక సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందన్నారు. ప్రధానంగా చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేయాలని, ఈ ప్రాంతంలో బొగ్గు గనులను వెలికి తీసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండలకార్యదర్శి తొర్లపాటి బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య, మండల కమిటీ సభ్యులు ఎస్ కె కాలిశా,ముల్లగిరి నాగేశ్వరరావు, ముల్లగిరి అలెగ్జాండర్, తదితరులు పాల్గొన్నారు.

మూన్నాళ్ల ముచ్చటగా రోడ్ల నిర్మాణం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: మండలంలో అచ్యుతాపురం గ్రామం నుండి శ్రీరంగపట్నం గ్రామం వెళ్లే రహదారి ఇటీవల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో రూ.10లక్షలతో జాతీయ రహదారిని ఆనుకుని అచ్యుతా పురం గ్రామ శివారు సచివాలయం వరకు నిర్మించారు. రోడ్డు

నిర్మించి ఏడాది కాలం గడవక మునుపే కొద్దిపాటి వర్షాలు రావడంతో రోడ్డు మొత్తం బురదతో ద్విచక్ర వాహనాలు, స్కూల్ పిల్లల బస్సుల రాకపోకలతో ఛిద్రమైంది. ఈ రోడ్డుపై రాకపోకలు కొనసాగించాలంటే అనేక అవస్థలు పడాల్సి వస్తుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇదే రహదారిపై క్వారీలో ఉన్న సట్టు మట్టితో రోడ్డును నిర్మించారు. వాహనాల రాకపోకలకు, వర్షాల కారణంగా రోడ్డు మొత్తం పాడవడంతో, మరలా నూతనంగా 2024 సంవత్సరంలో రూ.10 లక్షల పనికి ఆహార పథకం నిధుల ద్వారా నిర్మించిన గ్రావెల్ రోడ్డు కొద్దిపాటి వర్షాలకే అధ్వానంగా తయారైంది. ఒకపక్క కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలో నూతనంగా నిర్మించే రహదారులను నాణ్యతతో నిర్మించాలని చెబుతున్న ప్పటికీ, పాలకుల మాటలు నీటి మూటల్లా కరిగిపోతున్నాయి తప్ప, రోడ్లను నిర్మించే వారు మాత్రం నాణ్యత పాటించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అపర చాణిక్యుడు కొణిజేటి రోశయ్య

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఆంధ్ర రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కూటమి ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ.శే. కొణిజేటి రోశయ్య జయంతిని ఆంధ్ర రాష్ట్రంలో కూడా అధికారికంగా నిర్వహించాలని

కొయ్యలగూడెం పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు మాటూరి సుధీర్ పేర్కొన్నారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద శుక్రవారం రోశయ్య జయంతిని ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య పితామహుడు, రాజకీయ దురంధరుడు, అపర చాణిక్యుడు రోశయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం యావత్ ఆర్యవైశ్యులంతా హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి సాయి కృష్ణ, బొమ్మ బాబు, మోటమర్రి ఉమామహేశ్వరరావు, మాటూరు చంటి, చిరాపూరి శ్రీనివాస్, మాదేటి రామకృష్ణ, చవ్వా రాము తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో సంక్షేమ అభివృద్ధి ఫలాలు

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

విశాలాంధ్ర-ముసునూరు: సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి టీడీపి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ముసునూరు మండలం వేల్పుచర్ల, బలివే గ్రామాల్లో వివిధ శాఖల అధికారులు,కూటమి నాయకులతో కలిసి రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి

కొలుసు పార్థసారథి ప్రజలకు అందుకున్న పథకాలు, సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు.గ్రామాల్లో డాక్టరు బి.ఆర్.అంబేద్కర్, యన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి,మంత్రి అంజలి ఘటించారు.రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కరపత్రాలను ప్రజలకు అందజేసి,గోడ పత్రికలను గోడలకు మంత్రి స్వయంగా అతికించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కె.వెంకటరమణ,యంపిడివో బి.ఏ.సత్య నారాయణ, వివిధ శాఖల అధికారులు, సచివాలయం ఉద్యోగులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

8న భూముల కౌలు వేలం

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం శృంగ వృక్షం గ్రామ పరిధిలో గల సర్వే నెంబర్ 554/2,577/2 లలో 5.24 ఎకరాల భూమిని మూడు సంవత్సరాల కౌలు నిమిత్తం ఈనెల 8వ తేదీ మంగళవారం మధ్యాహ్నం నాలుగు గంటలకు శృంగ వృక్షం గ్రామపంచాయతీ వద్ద వేలం నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ ఎన్. భారతి విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు.

పీటీడీ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర-తణుకు: ప్రజా రవాణా శాఖ ఉద్యోగుల బకాయిలు తక్షణం చెల్లించి, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎ. అలీ, ఏఐటియుసి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కోనాల భీమారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పీటీడీ డిపో గ్యారేజీ గేటు వద్ద, గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథి లుగా పాల్గొన్న అలీ, కోనాల భీమారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పీటీడీ ఉద్యోగులకు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు చెల్లించ వలసిన ఎస్.ఆర్. బి.ఎస్., ఎస్.బి.టి., బకాయిలు, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బకాయిలు,11వ పిఆర్సీ, నాటి 24 నెలల బకాయిలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో, గ్యారేజీ అధ్యక్ష, కార్యదర్శులు,అధిక సంఖ్యలో ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు డిపో ఎంప్లాయిస్ యూనియన్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

9న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఏలూరు: ఈనెల 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు కె.విగ్నేష్, ఏఐటీయూసీ మండల సహాయ కార్యదర్శి కుంచే వసంతరావు పిలుపునిచ్చారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం కమిషనర్‌కు సమ్మె నోటీసు అంద జేశారు. ఈ సందర్భంగా

విగ్నేష్, వసంత రావు మాట్లా డుతూ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలుపై రాష్ట్ర సమితిపిలుపులో భాగంగా ఈనెల 3 నుండి 14వ తేదీ వరకు దశలవారి కార్యక్రమం, 15తేదీన చలో విజయవాడ జరుగుతాయని పేర్కొన్నారు. కార్మిక,కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ప్రతిఘటించాలని కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించు కున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని అన్నారు. కార్మికులకు సమ్మె చేసే హక్కును, సంఘం పెట్టుకునే హక్కును కాలరాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జె.వి.రమణ రాజు, బాబు, మునిసిపల్ వర్కర్స్ ఇంజనీరింగ్ అధ్యక్షులు కంతేటి వెంకటరావు, కార్యదర్శి నిమ్మల సుబ్బారావు, పారిశుధ్య విభాగం ఉపాధ్యక్షులు పితాని సురేష్, కార్యదర్శి బొక్కా శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

బడి పిల్లలకు ఉచిత బస్ పాసులు

విశాలాంధ్ర -ముసునూరు: ఉచిత బస్సు పాసులను సక్రమంగా వినియోగించుకొని పాఠశాలకు సకాలంలో హాజరై ఉన్నత విద్యను అభ్యసించి, పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలని రాయంకుల రామారావు ఆకాంక్షించారు. మండలం లోని గుడిపాడు గ్రామంలోని రాయంకుల సోమయ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశా లలో చెక్కపల్లి, వలసపల్లి, గుళ్ళపూడి, తదితర చుట్టుపక్కల గ్రామాల నుంచి పాఠశాలకు హాజరయ్యే

విద్యార్థిని,విద్యార్థులకు గుడిపాడు గ్రామస్తుడు రాయంకుల రామారావు సుమారు 60 వేల రూపాయలు విలువగల ఉచితబస్ పాసులను అందజేశారు. గతంలో కూడా సుమారు రెండున్నర లక్షల రూపాయల విలువ గల 40 సైకిళ్లను గుడిపాడు చుట్టుపక్కల గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు రామారావు అందించారని స్థానిక నాయకులు రాయంకుల లక్ష్మణరావు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు, స్థానిక నేతలు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయగా విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు కే నాగబాబు హర్షం వ్యక్తం చేశారు.

అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్

విశాలాంధ్ర -భీమవరం: ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో దశల వారీగా ఉద్యమాలు చేస్తామని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ సహాయ కార్యదర్శి ఎం.ఆర్.పి.రాజు, డిపో అధ్యక్షులు ఏ.ఎస్.రాజు, డిపో కార్యదర్శి డి.వి.ఎస్.కుమార్, డిపో గౌరవాధ్యక్షులు చిన్నమిల్లి శ్రీనివాసరావు హెచ్చరించారు. శుక్రవారం భీమవరం డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, ప్రభుత్వ విధానాలతో ఆర్టీసీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. 11వ పీఆర్సీ బకాయిలను తక్షణమే చెల్లించాలని, కొత్త పీఆర్సీ ప్రకటించి ఐఆర్ ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. ఆర్టీసీలో నూతనంగా ప్రవేశపెట్టబోయే ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ డ్రైవర్లతోనే నడిపించేలా చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. గ్యారేజ్ సిబ్బందికి పని గంటలు తగ్గించాలని, అక్రమంగా విధిస్తున్న పనిష్మెంట్ తగ్గించాలని నాయకులు డిమాండ్ చేశారు. డబల్ డ్యూటీ చేస్తున్న ఉద్యోగులకు

డిడి అమౌంట్ పెంచాలని, క్లరికల్ సిబ్బంది సమస్యలు తగ్గించాలని, టిమ్స్ రికవరీని నిలుపుదల చేయాలని, రిటైరైన ఉద్యోగుల లీవ్ ఎన్ క్యాషుమెంట్, ఎస్ఆర్‌బిసి, ఎస్బీటి బకాయిలు వెంటనే చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. ధర్నాలో జోనల్ అసిస్టెంట్ సెక్రటరీ బి.అరుణ, ఐ.ఎస్.బి. శంకర్, జే.వి.యన్.రాజు, వి.సుధాకర్, గ్యారేజీ నాగరాజు, సుభాష్, డి.సత్యనారాయణ, ఎస్.వి.ఎస్.ఎ.రావు, వై.వి.ఆర్.కుమారి, అల్వార్, పి.దినేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుగా అల్లూరి సీతారామరాజు మెమోరియల్ హాలు

విశాలాంధ్ర -భీమవరం: లక్షలాది మందికి సేవలందించిన అల్లూరి సీతారామరాజు మెమోరియల్ హాలును పాలకులు డంపింగ్ యార్డుగా మార్చేయడం శోచనీయమని పాత బస్టాండ్ వద్ద తొలగించిన అల్లూరి సీతారామరాజు భవనం స్థానంలో అందరికీ ఉపయోగ పడేలా అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం నిర్మించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్, పట్టణ సహాయ కార్యదర్శి మల్లుల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు మెమోరియల్ హాలు సాధన కమిటీ ఆధ్వర్యంలో ప్రకాశం చౌక్ సెంటర్‌లో శుక్రవారం చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సీపీఐ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆనాడు ఎన్నో ఉద్యమాలు, విజ్ఞాపనలు చేసిన పిమ్మట ప్రభుత్వం స్థలం కేటాయించగా విరాళాలతో అల్లూరి సీతారామ రాజు మెమోరియల్ హాలు రూపుదిద్దు కున్నారు. ఎన్నో దశాబ్దాలు ప్రజలకు సేవలందించిందని, సాంస్కృతిక, కళ, సాహిత్య, ప్రజా కార్యకలాపాలకు ఏకైక భవనంగా విరాజిల్లిందని, వివిధ రాష్ట్రస్థాయి

కార్యక్రమాలకు వేదికైందని గుర్తు చేశారు. పదేళ్ల క్రితం అంతస్తులు నిర్మిస్తామని మెమోరియల్ హాలు తొలగించారని, ఇప్పుడు డంపింగ్ యార్డుగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

అల్లూరి సీతారామరాజు మెమోరియల్ హాలు నిర్మించేంత వరకు ప్రజా పోరాటాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. నిరాహార దీక్షలలో సాధన కమిటీ సభ్యులు బి.బలరాం, జెఎన్వి గోపాలన్, వాసుదేవరావు, డి.కళ్యాణి దీక్షలలో కూర్చున్నారు.

కొండ పోరంబోకు భూమి ఇళ్ల స్థలాలకు పరిశీలన

విశాలాంధ్ర-ముసునూరు: సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ముసునూరు మండలం వేలుపుచర్ల లోని ఆరు ఎకరాల కొండ పోరంబోకు భూమిని ఇండ్ల స్థలాలు కొరకు అధికారులు, కూటమి నాయకులతో కలిసి రాష్ట్ర గృహనిర్మాణ,

సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పరిశీలించారు. ఆరు ఎకరాల భూమిని సర్వే చేసి,చదును చేసి ఇండ్ల స్థలాలకు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఎంతమందికి స్థలాలు పట్టాలు ఇవ్వ వచ్చునని తహశీల్దారును మంత్రి అడగగా 60 మందికి ఇవ్వవచ్చునని తెలిపారు.సర్వే పనులు,లెవలింగు పనులు పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు ఇండ్ల పట్టాలు అందజేయుటకు సిద్ధం చేయాలని మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కె.వెంకటరమణ, యంపిడిఓ బి.ఏ.సత్యనారాయణ, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం, త్రాగునీటిపై అధికారులు దృష్టి సారించాలి

విశాలాంధ్ర -భీమవరం : పెంటపాడు గ్రామంలో కలుషిత త్రాగునీరు,పారిశుద్ధ్యం పై అధికారులు దృష్టి సారించి గ్రామ ప్రజలకు త్రాగునీటిని అందించాలని సీపీఐ పెంటపాడు మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామంలోని బీసీ కాలనీలో కంసాల డాక్టర్ వీధికి వెళ్లి ఆ ప్రాంతంలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి వినియోగంపై ఆ ప్రాంత నివాస ప్రజలను అడిగి

తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామంలో డ్రైనేజీలు ఎప్పటికప్పుడు పూడిక తీయకపోవడం వల్ల మట్టిచేరుకు పోయి మురుగు కాలువలు అడవులను తలపిస్తున్నాయని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలో తీసిన మట్టిని వారం రోజులు దాటుతున్నప్పటికీ అక్కడి నుండి ఆ మట్టిని తొలగించకపోవడం వలన మరల డ్రైన్లోకి జారిపడుతుండడం వల్ల నీరు నిలవచేరి దోమలు ప్రబలడంతో ఆ ప్రాంత ప్రజలు టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా ఇతర వ్యాధులకు, జ్వరాలకు గురై ప్రయివేట్ ఆస్పత్రుల్లో వేలకు వేలు ఖర్చయి అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించలేకపోవడం విచారకరమ న్నారు. అధికారులు, పాలకులు యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, చెత్తను తొలగించి, పారిశుద్ధ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

9న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

ఏఐటీయూసీ పిలుపు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: నాలుగు కార్మిక కోడ్ లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరుతూ జులై 9 వ తేదీన దేశ వ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపు ఇచ్చారు. ఏఐటీయూసీ ఏరియా కార్యకర్తల సమా వేశం స్థానిక సిపాయిపేట లోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగింది. సమావేశానికి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమ సుందర్ మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీల ప్రయోజ నాల కోసమే కేంద్రప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు. రాష్ట్ర

ప్రభుత్వం పది గంటల పనిదినాన్ని తెచ్చి కార్మికులపై పనిభారం పెంచు తున్నదని ,ఇలాంటి కార్మిక వ్యతిరేక చర్యలను కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర కార్మికసంఘాల ఐక్యవేదిక, సంయుక్త కిసాన్ మంచ్ ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీసవేతనం 35 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి మండలపర్తి హరీష్, కార్యనిర్వాహక కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళింగ లక్ష్మణరావు , భవననిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు , తదితరులు మాట్లాడుతూ ఈనెల 9 వ తేదీ సమ్మెలో అనుబంధ సంఘాల సభ్యులు అందరూ పాల్గొనాలని కోరారు.

అల్లూరి త్యాగనిరతిని విద్యార్థులు అలవరచుకోవాలి

విశాలాంధ్ర-పాలకోడేరు : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ వేడుకలను ఆయన జన్మస్థలమైన మోగల్లు గ్రామంలో అల్లూరి సీతారామరాజు సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ హైదరాబాదు నుండి అల్లూరి సీతారామరాజు ధ్యాన మందిరాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా ఉండి శాసనసభ్యులు, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణ రాజు తనయుడు భరత్, గజల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించే క్రమంలో అల్లూరి సీతారామరాజు అతి చిన్న వయసులో తన 37వ సంవత్సరంలోనే ప్రాణాలను అర్పించారని అన్నారు. అలాంటి దేశభక్తుడు మోగల్లు లో జన్మించడం మనందరికీ గర్వకారణం అని, ఆయన త్యాగాన్ని భావితరాలకు తెలియజేసి ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే విధంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో : భారతదేశ దాస్య శృంఖలాలకు వ్యతిరేకంగా బ్రిటీష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి నిలిచిన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన

కార్యదర్శి ఎం.సీతారాంప్రసాద్ పిలుపునిచ్చారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో భీమవరం రూరల్ కొత్తపూసలమర్రులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ దోపిడీకి గురవుతున్న మన్యం ప్రజల్లో చైతన్యం తెచ్చి ఉద్యమాలను నడిపి బ్రిటీష్ వారిని గడగడలాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. తొలుత అల్లూరి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా సమితి సభ్యులు తిరుమాని కామేశ్వరరావు, కనుమూరి వెంకటపతి రాజు, వనమరాజు, బాలకృష్ణ, బసవాని పోతురాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు మెమోరియల్ హాలు సాధన కమిటీ ఆధ్వర్యంలో : అల్లూరి సీతారామరాజు ఆశయ సాధనకు పునరంకితం కావాలని సీపీఐ పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు అన్నారు. అల్లూరి సీతారామరాజు

మెమోరియల్ హాలు సాధన కమిటీ ఆధ్వర్యంలో ప్రకాశం చౌక్ సెంటర్‌లో శుక్రవారం చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి నివాళులు అర్పించి మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా ప్రజలకు సేవలందించిన మెమోరియల్ హాల్ శిథిలావస్థకు చేరడంతో తొలగించి పదేళ్లు దాటిందని మల్టీ స్టోర్ బిల్డింగ్ గా నిర్మించాలని డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు మెమోరియల్ హాలు నిర్మించేంత వరకు ప్రజా పోరాటాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. నిరాహార దీక్షలలో సాధన కమిటీ సభ్యులు బి.బలరాం,జె.ఎన్‌వి గోపాలన్, బి.వాసుదేవరావు, డి.కళ్యాణి దీక్షలలో కూర్చున్నారు.

గణపవరం: అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా శుక్రవారం గణపవరం

బాలుర, బాలికల హై స్కూల్ విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్థానిక గ్రామ దేవత మారెమ్మగుడి వద్ద ఉన్న సీతారాజు విగ్రహం వద్ద, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు కూసం పూడి సురేంద్ర కుమార్ రాజు సౌజన్యంతో విజేతలకు బహుమతి ప్రదానం చేసినట్లు వివేకానంద సమితి అధ్యక్షులు అల్లూరి గంగరాజు తెలిపారు. సీతారామరాజు దేశభక్తిని, త్యాగనిరతిని విద్యార్థులు అలవరచు కోవాలని సురేంద్ర కుమార్ రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సహోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు.

ఏలూరు: తెలుగువారి పౌరుష పరాక్రమాన్ని దేశభక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన విప్లవయోధుడు అల్లూరి సీతారామరాజు ఆశయాలను అనుసరించాలని సీపీఐ కామవరపుకోట మండల కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు కొనియాడారు. అల్లూరి సీతారామరాజు జయంతిని సీపీఐ కామవరపుకోట మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక హమాలి వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద మండల కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కంకిపాటి బుచ్చిబాబు, సీపీఐ ఏలూరు జిల్లా సమితి సభ్యుడు టీవీఎస్ రాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు విద్యార్థినుండే దేశ స్వాతంత్ర్య

పోరాటం పై ఆసక్తి కనబరిచి అతి చిన్న వయసులోనే ఇల్లు తల్లిదండ్రులను వదిలి గోదావరి పరివాహక ప్రాంతంలో గల పలు గ్రామాల్లోని గిరిజనులకు రాత్రి పాఠశాలలు నిర్వహించి, గిరిజనులకు విద్య నేర్పి వారందరినీ చైతన్యవంతం చేసి స్వాతంత్ర పోరాటంలో గిరిజన సైనికులందరినీ భాగస్వాముల్ని చేశారన్నారు. చింతపల్లి, నర్సీపట్నం, కృష్ణ దేవి పేట, రాజవొమ్మంగి తదితర ప్రాంతాలను పోరాట కేంద్రాలుగా తీర్చిదిద్ది సామ్రాజ్యవాదుల వెన్నులో వణుకు పుట్టించిన మహనీయుడు అల్లూరి సీతారామ రాజు అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారా ఆయనకు మనమంతా నిజమైన నివాళులర్పించిన వారం అవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు గుమ్మడి లక్ష్మీనారాయణ, ఎడ్లపల్లి రఫాయేల్,హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కొడిగంటి సోమరాజు, హమాలీ వర్కర్ సీనియర్ నాయకులు డి.దుర్గాప్రసాద్, ఎన్నంశెట్టి కన్నయ్య, కలిదిండి సాయిపరాజు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE V ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA

O.S.No : 203/2023

Between :

M/s. Lakshmi Finance Reptd by G. Suresh - Plaintiff

And

Veerabattula Prasad and Another - Defendants

To

ప్రతివాది నెం.1 : Veerabattula Prasad, S/o. Annavaram, D.No: 3-101/1, Ramalayam Peddaveedi, K. Pentapadu Village and Mandal, West Godavari District - 534166.

ప్రతివాది నెం.2 : Ragu Ramu, S/o. Tata Rao, D.No : 3-110, Ramalayam Veedi, K. Pentapadu Village and Mandal, West Godavari District - 534166.

పై నెంబరు దావా ప్రొసిడింగ్స్‌లో ఒకటి మరియు రెండవ ప్రతివాదికి వాది పంపిన నోటీసులు అందకపోవుట వలన పై తెలిపిన కోర్టునందు ది. 30-7-2025వ తేదీన ఉదయం 10.30ని॥లకు ప్రత్యక్షంగాగానీ, వకీలు ద్వారాగానీ హాజరు కావలెను. అట్లు కానిచో సదరు దావా ప్రొసిడింగ్స్ మీ పరోక్షమందు తీర్మానించగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 30-7-2025

I. VENKATESWARA RAO, B.Com., B.L.
I. VIKRAM KUMAR, B.A., L.L.B.
Advocates, #29-27-66, Suryanarayana Street, Suryaraopet, Vijayawada - 520 002.
Cell No. 9848150815, 9502368338.

ఆగిరిపల్లిలో ఇంటింటికి సుపరిపాలన

విశాలాంధ్ర - ఆగిరిపల్లి : కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం అయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో ఆగిరిపల్లి గ్రామంలో ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ఆగిరిపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పామర్తి నరసింహారావు, మడుపల్లి గోపాల్, మాదల సత్య కుమార్,ముల్లంగి శ్రావణ్ కుమార్,గునిశెట్టి సత్యనారాయణ,గుడేపల్లి వెంకటేశ్వరరావు, ఆగిరిపల్లి గ్రామ సర్పంచ్ చౌటుపల్లి లక్ష్మీ విక్టర్ బాబు, పుసునూరు వంశీ,చాన్ బాషా, బోనం శీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులు సహకరించాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: విద్యుత్ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని జంగారెడ్డిగూడెం ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజినీర్ ఫీర్ అహ్మద్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఆర్ డి ఎస్ ఎస్ పనులు జరుగుతున్నందున 33/11కె వి టి నరసాపురం సబ్ స్టేషన్ పరిధిలోని గండిగూడెం, ముత్యాలమ్మ పేట, బండి వారి గూడెం సబ్ స్టేషన్ పరిధిలోని సీతం పేట,గంగినీడుపాలెం, మర్రిగూడెం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, రాజు పోతే పల్లి సబ్ స్టేషన్ పరిధిలోని కేతవరం గ్రామంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్టు తెలిపారు. వినియోగదారులు సహక రించాలని ఆయన కోరారు.

కొత్త బస్సుల్ని కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: ఏపీ పీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తాడేపల్లిగూడెం ఆర్టీసి గ్యారేజ్ దగ్గర డిపో ఈయూ అధ్యక్షులు చోడగిరి వెంకటరమణ, సెక్రటరీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రీజనల్ సభ్యులు శేఖర్, ఏఐటీ

యూసి ఏరియా ప్రెసిడెంట్ ఓ.వి.రాజు హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా 3వేల కొత్త బస్సులు కొనుగోలు చేయాలని,ప్రభుత్వం ప్రకటించిన మహిళలకు ఉచిత ప్రయాణం స్కీం సక్సెస్ కావాలంటే కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులు ప్రవేశపెట్టాలని, అర్హులైన ఆర్టీసీ ఉద్యోగులందరికీ పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు ఇవ్వాలని, ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పదివేల మంది సిబ్బంది నియామకాలకు ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలని, ఎలక్ట్రికల్ బస్‌లు ఆర్టీసీనే సొంతంగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 50మంది సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన

విశాలాంధ్ర - నరసాపురం: పెండింగ్ లో ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్క

రించాలని కోరుతూ ఆర్టీసీ ఎంప్లా యీస్ యూనియన్ ఏఐటీ యూసీ ఆధ్వ ర్యంలో నరసాపురం ఆర్టీసీ డిపో గేట్ వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయ కులు అల్లం నారాయణ, ప్రసాద్, పోలిశెట్టి సీతారామయ్య, అప్పాజీ, నెక్కంటి క్రాంతి కుమార్, ఆరేటి మృత్యుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఐదు సంవత్సరాలు నిండిన చిన్నారులను తల్లిదండ్రులు పాఠశాలల్లో చేర్పించాలని ఎంపీడీవో కిరణ్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు పరింపూడి ఎంపీపీ పాఠశాల వద్ద శుక్రవారం బడికి పోదాం కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లి దండ్రులతో నిర్వహించారు. ఈ

సందర్భంగా ఎంపీడీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వం చిన్నారులు చదువుకోవ డానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల విద్య కోసం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాల లకు దీటుగా అభివృద్ధి చేసిందని తెలిపారు. బడిబాట కార్యక్రమం ఈనెల మూడవ తేదీ నుండి 15 రోజులు పాటు నిర్వహించ నున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సతీష్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభలకు పోలవరం నియోజకవర్గం నుంచి 2500 మంది

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : సీపీఐ ఏలూరు జిల్లా రెండవ మహాసభకు పోలవరం నియోజకవర్గం నుండి సుమారు 2500 మంది హాజరుకానున్నట్లు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి కారం ధారయ్య తెలిపారు. శుక్రవారం జీలుగుమిల్లిలో ఆయన మాట్లాడుతూ 5 ,6, 7 తేదీలలో చింతలపూడిలో జరిగే మహాసభలను విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు

తరలిరావాలని సూచించారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోలవరం నిర్వాసితులకు ఉండే సమస్యలను పరిష్కరించేందుకు పలు తీర్మానాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్ర నాయకులు హాజరు అవుతారని తెలిపారు. ఈయనతోపాటు మండల సహాయ కార్యదర్శి ఓర్సు శ్రీను పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచిత మందులు

విశాలాంధ్ర - అనపర్తి : క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఆరు నెలలు ఉచితంగా మందులు యిస్తుందని, రోగి పోషణ నిమిత్తం నెలకి రూ.వెయ్యి చొప్పున అకౌంట్లో వేయడం జరుగుతుందని డాక్టర్ మీనాక్షి దేవి తెలిపారు. శుక్రవారం స్థానిక జిబిఆర్ నర్సింగ్ కళాశాలలో విద్యార్థినులకు రామవరం పీహెచ్సీ వైద్యాధికారి మీనాక్షి దేవి ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధిపై సామాజిక అవగాహన కలిగి ఉండాలని రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి మందలింపు, బరువు కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి తగు పరీక్షలు, ఎక్సరే తీయించుకోవాలని సూచించారు. ఎంపిహెచ్ఓ సుబ్రమణ్య శ్రీనివాస్, ఎంపిహెచ్ ఎస్ శ్రీనివాస్, టీబీ సూపర్వైజర్ మహేష్, అనూరాధ, నిర్మల, రాజేశ్వరి, నీలిమ, రాజకుమారి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం

విశాలాంధ్ర - సీతానగరం: ప్రజా సమస్యలు తీర్చక పోతే పోరాటం తప్పదు అని సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు అన్నారు. మండలంలో గల రాజుగారి గార్డెన్స్‌లో శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా సీలింగ్ భూములను పేద ప్రజలకు అందించాలని పోరాట సభను పలివెల వీరబాబు ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ పార్టీ వ్యవసాయ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ వేగిపాటి అర్జున రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అర్జునరావు మాట్లాడుతూ పేద ప్రజలు అందరూ కలిసి ఉంటే భూములు సాధించడం కష్టం ఏమి కాదు అని అన్నారు. మనకు రాజ్యాంగం కల్పించిన మన హక్కుల కోసం పోరాటం చేస్తే విజయం మన సొంతం అవుతుందన్నారు. పలివెల వీరబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తీరుస్తాము అని అధికారంలోకి వచ్చి నేడు ప్రజా సమస్యలను గాలికి వదిలేశారు అని అన్నారు. రఘుదేవపురం నుంచి పురుషోత్త పట్నం వరకూ రోడ్డు పై ప్రయాణం చేయాలి అంటే నరకం చూస్తున్నారని, నాయకులు ఏసీ కార్లలో ప్రయాణం చేస్తే ప్రజలు కష్టాలు ఏమి తెలుస్తుంది అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పలివెల జ్యోతి, జిల్లా కమిటీ మెంబర్ చిట్టిస్వామి మొదలగు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతు కూలీలు పాల్గొన్నారు.

శాస్త్రీయ పద్ధతులతో సార్వా

విశాలాంధ్ర - రాజానగరం : శాస్త్రీయ పద్ధతులు ద్వారా సార్వా వరి సాగు చేయడం ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు అన్నారు. క్షేత్ర సందర్శనలో బంగంగా రాజానగరం, కోరుకొండ మండలంలోని నరేంద్రపురం, వెలుగుబంద, దోసకాయలపల్లి, కోటి కేశవరం గ్రామాలల్లోని పంట పొలాలను శుక్రవారం పరిశీలించారు.దీనిలో భాగంగా రైతులకు పలు సలహాలు సూచనలు అందించారు. ప్రధాన శాస్త్రవేత్త డా. మానుకొండ శ్రీనివాస్, అభ్యుదయ రైతులు ముండ్రు వీరభద్రరావు, విస్సా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర -కొవ్వూరు : 2023 నుంచి ఇప్పటివరకు పదివేల మంది ఆర్టీసీ ఉద్యోగులు పదవీ విరమణ చేసిన అప్పటినుంచి ఒక్క పోస్టు కూడా భర్తీ చేయడం లేదని జిల్లా కార్యదర్శి జి చిరంజీవి అన్నారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ డిపో నందు కొవ్వూరు డిపో ఏపీపీ డిటి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. జి. చిరంజీవి మాట్లాడు తూ ఆర్టీసీలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలలోని మహిళలకు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆర్టీసీ ఉద్యోగులు స్వాగతి స్తున్నా మని తెలిపారు. ఎలక్ట్రికల్ బస్సులు ఏపీఎస్ఆర్టీసీ కే పరిమితం చేయాలని కోరారు. ఏపీఎస్ఆర్టీసీలో డిఏలు, అయ్యర్లు మరియు ఆర్థికపరమైన ఇబ్బందులను ఉద్యోగులు ఎదుర్కొంటున్నారని దీనిని ప్రభుత్వం పరిష్కరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఎం వి రామారావు, ఎల్ సూరిబాబు, డిపో కోశాధికారి కే సుబ్రహ్మణ్యం, ఏపీ సారథి తదితర ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌ను ఆర్ ఎం సి అధికారులతో కలిసి గురువారం రాత్రి పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు ఐదు రూపాయలకు ఉదయం , మధ్యాహ్నం, రాత్రి సమయాలలో ఆహారం పంపిణీ చేసే విధానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు రోజూ ఐదు రూపాయలకే ఆహారం అందించే విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. సమయానికి ప్రజలకు ఆహారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు అన్నా క్యాంటీన్ నిర్వహణలో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, వాటికి అను గుణంగా ర్యాంకింగ్స్ ఇవ్వడం జరుగుతోంది. ప్రజల సంతృప్తి స్థాయి 80 నుంచి 95 శాతం మధ్య ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్ఎంసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదనపు మునిసిపల్ కమిషనర్ ఆర్ వి రామలింగేశ్వర్ , ఈ ఈ పద్మావతి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలి : చైర్మన్ బొడ్డు

విశాలాంధ్ర - రాజానగరం : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఎన్డీఏ కూటమి శ్రేణులు, కార్యకర్తలు వారధిగా నిలవాలనీ,తద్వారా ప్రజా సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని రుడా చైర్మన్, నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. మండలంలోని చక్రద్వారబంధం గ్రామంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై తొలుత టీడీపీ నేతలకి దిశానిర్దేశం చేశారు. రుడా చైర్మన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఏపీ సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆదేశాలు మేరకు టీడీపీ నేతలంతా బాధ్యతలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలు,వ్యక్తిగత సమస్యలు సేకరించి ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లి వాటిని పరిష్కరించేందుకు సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టామన్నారు. ఏడాది పాలనలో అర్హులైన లబ్ధిదారులకు అందించిన సంక్షేమ ఫలాలను వివరించారు. అనంతరం గ్రామ విధుల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దీంతో పలువురు మహిళలు తమకు గ్యాస్ సబ్సిడీ పడడం లేదని, ఇళ్ల స్థలాలు కావాలని, కోరగా వాటిని సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గాలను చూపాలని స్థానిక నాయకులకు సూచించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటి బాబు,తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు,మండల టీడీపీ కార్యదర్శి బుడ్డిగా అప్పారావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వంక మల్లిఖార్జున స్వామి,యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ బత్తుల నాగేశ్వర రావు, ఏఐఎస్సీఎస్ఆర్పిఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్ష రాలు ఖండవిల్లి లక్ష్మీ, పార్లమెంటు జెనరల్ సెక్రటరీ డాక్టర్ అట్రు రాజేష్, పార్టీ అధికార ప్రతినిధి నూనె వెంకన్న, మాజీ ఎంపీపీ బచ్చు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి పోరాట స్ఫూర్తి ఆదర్శం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లిలో శుక్రవారం మేరకే వీధి రామాలయం వద్ద అల్లూరి సీతారామరాజు శిలా విగ్రహం వద్ద దేవరపల్లి క్షత్రియ సంఘం ఆర్ఆర్ యూత్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ కోసం తోపాటు మన్యం ప్రజల సమైక్యత పరిచి బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాట స్ఫూర్తిని వారిలో నింపారని అన్నారు. సీతారామరాజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవాడు కావడంతో మనకి ఎంతో గర్వకారణం అన్నారు చిన్న వయసులోనే పోరాట స్ఫూర్తి కలిగి మన్యం ప్రజలను చైతన్యపరిచారన్నారు. అల్లూరి సీతారామ రాజు శిలా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్షత్రియ సంఘం ఆర్ఆర్ యూత్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు స్వీట్లు అందజేశారు. దేవరపల్లిలో అంబటి సత్యానారాయణరావు జిల్లా పరిషత్ హై స్కూల్‌వున్న అల్లూరి సీతారామరాజు శిలా విగ్రహానికి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పదో తరగతి పరీక్షా ఫలితాలలో దేవరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి క్షత్రియ సంఘం ఆర్ఆర్ యూత్ సంఘం ఆధ్వర్యంలో ఐదువేల నగదును బహుకరించారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సంఘం ఆర్ఆర్ యూత్ అధ్యక్షులు కురిసేటి రామచంద్రరాజు, కే రామరాజు, సిహెచ్ నరసింహ రాజు సిహెచ్ కృష్ణంరాజు అల్లూరి వెంకట రామరాజు తెలుగు దేశం నాయకులు సుంకర దుర్గారావు భీమరాజు కొండపల్లి దొరయ్య కొట్టరు గాంధీ శ్రీనివాస కరటూరి శ్రీనివాస్ యాగంటి సాయిబాబు కరటూరి బాలాజీ నందిగాం బుల్లి రాజు తంగెళ్ల మునేశ్వరరావు ఎం రాజేశ్వరి కాట్రు నరేంద్ర జ్యష్ట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

అల్లూరి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: నేటి యువత అల్లూరి సీతారామ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు అన్నారు. దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు పూలమా లవేసి నివాళులర్పించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై రాజారావు, పచ్చ రాంగోపాల్ , దొరికిన గంగాధర్, కామిశెట్టి దుర్గారావు , మండల పరిషత్ సూపరింటిండెట్ జి శాంతి కుసుమ తదితరులు పాల్గొన్నారు

వంగవీటి పోరాట స్ఫూర్తి ఆదర్శం

విశాలాంధ్ర-దేవరపల్లి: మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగవీటి మోహనరంగా, ఆయన పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు పేర్కొన్నారు. దేవరపల్లిలో శుక్రవారం మూడు బొమ్మల సెంటర్ వద్ద వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద రంగా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ చిన్న వయసులోనే మోహనరంగా విజయవాడ నగరప్రజలకే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో ఆయన సేవలు అందించారని అన్నారు. ఈ సందర్భంగా మోహనరంగా శిలా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకుకట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కవల శ్రీనివాస్, కామిశెట్టి దుర్గారావు, దుగ్గిన గంగాధరావు, జక్కుల సోమరాజు, పచ్చ రాంగోపాల్, కడిమి రాజు, పైడికొండల వెంకటేశ్వ రరావు, కాపు సంఘం నేతలు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

అడ్ హాక్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎంపిక

విశాలాంధ్ర - రాజానగరం : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం టీచర్స్ (అడ్ హాక్) వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక పూర్తయింది. మండలంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నందు అధ్యాపకులుగా సేవలందిస్తున్న పలువురు అధ్యాపకులు అడ్ హాక్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఈ నెల 2న ముగిసింది.దీనిలో భాగంగా నూతన అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ డిఎస్ఆర్ఎస్ ప్రకాష్,ఉపాధ్యక్షుడిగా డాక్టర్ పి.రాజ శేఖర్, డాక్టర్ హీరాబట్టు, డాక్టర్ ఎల్.మధు కుమార్, కార్యదర్శులుగా డాక్టర్ ఎల్.సుజాత, డాక్టర్ వి.వి.ఎం. యా. ఫణీంద్ర, సంయుక్త కార్యదర్శిగా డి.శ్రీనివాస రావు,కోశాధికారిగా డాక్టర్ పి.లక్ష్మీ నారాయణ, డాక్టర్ ఎన్.కిరణ్ చంద్ర, డాక్టర్ మల్లి భాస్కరరావులతో పాటు పది మంది సలహా సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని అడ్ హాక్ అధ్యక్షులు దేవ ప్రకాశ్ తెలిపారు. నూతన కార్యవర్గాన్ని నన్నయ వర్సిటీ వీసీ ఆచార్య సత్తుపాటి ప్రసన్నశ్రీ అభినందించారు.

రంగా విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - ఆలమూరు : వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలలో భాగంగా మండలంలోని మడికిలో రంగా యూత్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రంగా విగ్రహాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు శుక్రవారం ఆవిష్కరించారు. ముందుగా వారికి జనసేన నాయకులు కొత్తపల్లి నగేష్, కొత్తపల్లి దుర్గారావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అలాగే వారు విగ్రహాన్ని ఆవిష్కరించి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగా పేదల మనిషిని వారి అభ్యున్నతి కోసమే అహర్నిశలు శ్రమించే వారిని కొనియాడారు. అనంతరం రంగా యూత్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రంగా అభిమానులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్లూరి నేటి యువతకు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర - కడియం : భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు అన్నారు. శుక్రవారం కడియం గ్రామంలో నిర్వహించిన అల్లూరి జయంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు. అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బిజెపి మండల అధ్యక్షుడు బోరుసు సుబ్రహ్మణ్యం, రూరల్ కన్వీనర్ ఆకుల శ్రీధర్ , కుసునూరి బాబులు, దాసరి నాగేంద్ర, సర్కార్ భాష, దొడ్డా బుజ్జి, గుత్తుల వాసు,గుత్తుల రమేష్, పున్నమరాజు వీర్రాజు, కడియం గణేష్, మైపాల వాసు, ఎస్. వీరనాగు, కవల వెంకన్న, కేశవపల్లి సురేంద్ర, బత్తిన శ్రీధర్, కత్తుల దుర్గారావు పాల్గొన్నారు.

మహనీయుడు అల్లూరి

విశాలాంధ్ర -కొవ్వూరు : భారత స్వతంత్ర ఉద్యమంలో సాయుధ పోరాటాన్ని నమ్మి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఢీకొట్టినటువంటి మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని భారతీయ జనతా పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అన్నారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం రావడానికి అల్లూరి సీతారామరాజు ముఖ్య పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరి మాత క్షత్రియ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి జయంతి

విశాలాంధ్ర - నిడదవోలు : దోపిడీకి వ్యతిరేకంగా దేశ సంపదను అటవీ సంపదను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా ధారాదత్తం చేసే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పోరాడే వారే నిజమైన అల్లూరి సీతారామరాజు వారసులు నిజమైన దేశ భక్తులు అని జువ్వల రాంబాబు అన్నారు.అల్లూరి విగ్రహానికి రాంబాబు దయా మణి. గంటి కృష్ణ గుమ్మాపు డానియేల్ సాయి రామకృష్ణ రాజు బాబ్జీ జి రాంబాబు నరేష్ తదితరులు నివాళులర్పించారు.

రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇది తొలి అడుగు :ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : రాష్ట్రాన్ని గాడిలో పెట్టే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, మాజీ ఎమ్మెల్యే,కో ఆర్డినేటర్ "పిల్లి" దంపతులు పేర్కొన్నారు. పెనుమర్తి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నియోజక వర్గ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు చేపట్టారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం హాజరయ్యారు. ఈ సందర్భంగా పిల్లి దంపతులు, శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టి కరపత్రాలు అందిస్తూ ప్రభుత్వ పాలనపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ ఎమ్మెల్సీ రాజశేఖరం, కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మిలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలన పూర్తిగా విధ్వంసకరంగా మారి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని వారు విమర్శించారు. సుపరిపాలనతో పాటు ప్రజల సమస్యలు స్వయంగా ఇంటింటికీ వెళ్లి తెలుసు కుంటూ పరిష్కరించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపడుతోందని ఇది కేవలం కార్యక్రమం కాదు...ప్రజలపై ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణా నికి ఇది తొలి అడుగు అని ప్రతి ఒక్కరూ ఈ అభివృద్ధి యాత్రలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్సీ రాజశేఖరం, పిల్లి దంపతులు పిలుపునిచ్చారు.

జీవితకాలం పనిచేసిన బ్రతుకు భారమే

విశాలాంధ్ర - నిడదవోలు : నేషనల్ హెల్త్ మిషన్ లో జీవితకాలం సేవలు అందించిన జీవిత అంత్య దినాలలో బ్రతుకు భారంగానే ముగిసిందని ఆంధ్రప్రదేశ్ నేషనల్ హెల్త్ మిషన్ జాక్ చైర్మన్ దయామణి అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తాళ్ళపూడి పీహెచ్ సి లో కంటిజెంట్ వర్కర్ గోపాలం సుమారు 25 సంవత్సరాలు కాలం పాటు సేవలు అందించారు. రూ 200లతో మొదలైన జీతం 15వేలు అందుకనే నాటికి 70 సంవత్సరాలు పూర్తవడంతో ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా ఉద్యోగం నుంచి తొలగించారు. జీవనాధారం కోల్పోయిన గోపాలం అనారోగ్యానికి గురికావడంతో ఆర్థిక ఇబ్బందులతోతన సొంత ఊరైన తాడిమల్లకు తిరిగి వచ్చేసారు. పీహెచ్సీలో నైట్ వాచ్మెన్గా కంటిజెంట్ వర్కర్గా ఉద్యోగులకు సహకారిగా విధులు నిర్వహించినా పదవి విరమణ సమయంలో ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా ప్రభుత్వం ఉత్తిచేతులతో సాగనంపడంతో కుటుంబం గడవడం కష్టంగా మారడానికి తోడు వృద్ధాప్యం, అనారోగ్యం తోడవడంతో గోపాలం మరణించారు. ఆయన మరణంతో పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో నడిరోడ్డున పడింది. గోపాలం కుటుంబాన్ని తాళ్లపూడి పిహెచ్సి హెల్త్ సూపర్వైజర్ జే ఎల్ .రాయ్, హెల్త్ అసిస్టెంట్ రవి ,ఆఫీస్ సబార్డినేటర్ సుబ్రహ్మణ్యం దయామణి పరామర్శించి గోపాలనికి నివాళు లర్పించారు. మానవత దృక్పథంతో కొంత ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించారు. దయామణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు కనీస వేతనాలు, సౌకర్యాలు, సంక్షేమ పథకాలు, పదవి విరమణ సమయంలో బెనిఫిట్స్ కల్పించకుండా తీవ్ర శ్రమదోపిడికి పాల్పడుతున్నాయ న్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్లో ఉద్యోగుల న్యాయమైన హక్కులు నెరవేర్చాలని, కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవా లని దయామణి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అక్రమ కట్టడాలకు అడ్డాగా పిఠాపురం :సాకా

విశాలాంధ్ర - పిఠాపురం : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీపాద శ్రీ వల్లభ మహాసంస్థానం సమీపంలో అక్రమ కట్టడాలకు అడ్డాగా మారిపోయింది. అధికారులు పైసా వసూల్ మత్తులో బాగా మునిగిపోయారని సిపిఐ నాయకుడు సాకా రామకృష్ణ అన్నారు. రామకృష్ణ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రమైన పిఠాపురంలో అక్రమాలకు, అన్యాయాలకు, అక్రమ కట్టడాలకు అడ్డాగా మారిపోయిందని వాపోయారు. పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం, రాష్ట్ర డిప్యూటీ సీఎం అయిన ఈ నియోజకవర్గంలో ఇంత జరుగుతున్నా ఎటువంటి చర్యలు లేవని దీనిపై తమ పార్టీ తరపు నుండి తీవ్రమైన హెచ్చరికలు ప్రభుత్వంపై జారీ చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఎటువంటి తప్పులు జరిగిన సిపిఐ పార్టీ పోరాడుతుందని ఈ అక్రమ కట్టడాలపై వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జి ప్లస్ త్రీ ప్లస్ వరకు రెసిడెన్షియల్గా ఉన్న ఏరియాలలో నాలుగు అంతస్తులు బిల్డింగ్ నిర్మాణాలు చేపడుతూ లాడ్జిలకు పరిమిషన్ ఎలా ఇస్తున్నారని, పైసా వసూల్ మత్తులో అధికారులు మునిగిపోతే ఉన్నత అధికారులైన దృష్టి పెట్టాలి కదా అని ప్రశ్నించారు. గతంలో శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానం సమీపంలో బిల్డింగులు వారి ప్రమాద స్థితిలో ఉంటే పెద్ద ఎత్తున పోరాటం చేసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఈ అక్రమ కట్టడాలకు అడ్డు అదుపు లేకుండా చకచకా జరిగిపోతున్నాయని అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. తక్షణమే ఈ అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. అక్రమ బిల్డింగ్ నిర్మాణాలు నిర్మిస్తూ మేము పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా మమ్మల్ని ఎవరు రా మా చేతిలో పవర్ ఉంది తగ్గేదేలే అంటూ ఈ నిర్మాణాలు చేపడుతున్నారని వీటిపై సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందన్నారు.

కార్మికుల ధర్నా

విశాలాంధ్ర - కాకినాడ : ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాకినాడ డిపో గేటు వద్ద శుక్రవారం 12గం.లకు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. డిపో కార్యదర్శి డివిరావు అధ్యక్షతన సుమారు 100 మంది పాల్గొన్నారు. ఉద్యోగులు పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ ధర్నాను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు ఆర్ ఇందేష్ మాట్లాడుతూ గత 6 సంవత్సరాలుగా పెండింగ్లో వున్న పదోన్నతులు వెంటనే కల్పించాలని, ఆర్టీసిలో ఖాళీగా వున్న 10,000 పోస్టులను వెంటనే భర్తీచేయాలన్నారు. డబుల్ డ్యూటీ అమౌంట్ పెంచాలని, సర్క్యూలర్ 1/2019ను ఖచ్చితంగా అమలుచేయాలని, పాత పద్ధతులలోనే వైద్య సౌకర్యాలు కల్పించాలి. పెండింగ్ డిఏ బకాయిలు, 11వ పీఆర్సి పెండింగ్ 24 నెలల బకాయిలు, లీవు ఎన్క్యాష్మెంటు చెల్లించాలన్నారు. డిపో కార్యదర్శి డివిరావు మాట్లాడుతూ ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని స్వాగతిస్తున్నామని, అవసరమైన 2500 బస్సులు, 10,000 వేల మంది సిబ్బంది నియామకాం వెంటనే చేపట్టాలన్నారు జిల్లా అధ్యక్షులు ఆర్ ఇందేష్, డిపో కార్యదర్శి డివి రావు, గ్యారేజ్ కార్యదర్శి వై శ్రీనివాసు, అవుట్ సోర్సింగ్ జిల్లా కార్యదర్శి టిపి కుమార్, డిఎస్ వాసు, కె సుధాకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆహార పదార్థాల నాణ్యత పరిశీలన

విశాలాంధ్ర - అనపర్తి : ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన, పోషకరమైన ఆహారం అందించడం చాలా ముఖ్యమని పార్టీ మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను) అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు అనపర్తి ఏరియా ఆసుపత్రి వంటగది,రోగులకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను దత్తుడు శ్రీను,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ దుర్గా ప్రసాద్ పరిశీలించారు.

హత్యకేసులో నిందితులు అరెస్టు

విశాలాంధ్ర - సామర్లకోట : కాకినాడ జిల్లా సామర్లకోట మండలం పి వేమవరం కిరణ్ కార్తీక్ అనే యువకుడు దారుణ హత్య కలకలం రేపింది. ఓ యువతితో నడిపిన ప్రేమ వ్యవహారమే హత్యకు దారీ తీసింది. అదే గ్రామానికి చెందిన కృష్ణ ప్రసాద్ సోదరితో ప్రేమ వ్యవహారం నడుపుతున్నాడు అనే కోపముతో కార్తీక్ను గత నెల 24 రాత్రి పార్టీకి అని పిలిచి పి వేమవరం పక్కనే ఉన్న బ్రహ్మానందపురం గ్రామంలో ఉన్న ఒక లేఅవుట్లో స్నేహితుని సహాయంతో కిరణ్ను గొంతు నులిమి హత్య చేసి శవాన్ని అక్కడే మట్టి గుట్టల మధ్య పాతి పెట్టి అక్కడి నుంచి పరారయ్యారు. పది రోజుల తరువాత నిందితులు నులకతట్టు కృష్ణ ప్రసాద్, దూలపల్లి వినోద్ భయంతో స్థానిక వీఆర్వో దగ్గర లొంగిపోవడంతో పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి ఘటన స్థలానికి తీసుకు వెళ్లి కిరణ్ మృతదేహాన్ని వెలికి తీసి అక్కడే తహసీల్దార్ చంద్రశేఖర్రెడ్డి పంచనామా నిర్వహించారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ మృతుని తల్లి తండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : స్వాతంత్ర సమరయోధులు, మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సభ కాకినాడ రూరల్ వలసపాకల, సుందరయ్య కాలనీ సిఐటియు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి సిఐటియు కాకినాడ రూరల్ కన్వీనర్ టి రాజా, కో-కన్వీనర్ అంబటి రామకృష్ణ పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టి రాజా మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కులు కాపాడుకుందాం అన్నారు. బ్రిటీష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చేస్తుంది అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9వ తేదీన జరుగుతున్న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో అల్లూరి స్ఫూర్తితో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు పరిశ్రమ కార్మికులు నూకరాజు, సింహాద్రి, రాంబాబు, పంతాడి నూకరాజు, సింహాద్రి, రామకృష్ణ, సాల్మన్ రాజు, నీలయ్య, చంద్రశేఖరు, అప్పలరాజు, నాగేంద్ర, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - కొత్తపేట : అమలాపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 6న ఆదివారం జరగబోయే రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు కొత్తపేటకు చెందిన బండారు శ్రావణి, నల్ల ప్రవీణ్ ఎంపికైనట్లు స్వామి వివేకానంద యోగా ఆశ్రమం యోగా గురువు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. కొత్తపేటలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పోటీల్లో, అమలాపురంలో జరిగిన జిల్లా పోటీల్లో వైజాగ్‌లో జరిగిన స్టేట్ యోగా పోటీల్లో విజయం సాధించి అమలాపురంలో జరిగే స్టేట్ యోగా పోటీలకు ఎంపికైనట్లు యోగా గురువు అన్నారు. అదేవిధంగా ఇదే విద్యార్థులు రేపు ఆగస్టు నెలలో ఢిల్లీలో జరిగే జాతీయ యోగా పోటీలకు జూనియర్ కేటగిరిలో పాల్గొంటారని ఆయన అన్నారు.

ఘనంగా అల్లూరి జయంతి

విశాలాంధ్ర - కొత్తపేట : మాజీ మండల బీజేపీ అధ్యక్షుడు పాలాటి మాధవ స్వామి అధ్యక్షతన వాడపాలెం వంతెన సెంటర్‌లో అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉద్యమకారుడిగా, మన్యం వీరుడు, తెలుగు ప్రజలకు ఆరాధ్య దేవుడు వందేమాతరం'అంటూ నినదించిన గొంతు ఇంకా మారుమోగుతూనే ఉంది. దశాబ్దాలు గడిచినా విప్లవవీరుడి త్యాగం ఇంకా సజీవంగానే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు, యువజన నాయకులు పెదపూడి బాపిరాజు, ఉద్దరాజు ప్రసాద్ రాజు, కోటిపల్లి సుబ్రహ్మణ్యం, బొర్రా ఆంజనేయులు, అన్యం సత్యనారాయణ, వరగన వీరబాబు, బందారు నాగేశ్వరరావు, బండారు వెంకటేశ్వరరావు, గనిశెట్టి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

చిన్న అబ్బులు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో ఆత్రేయపురం మండలానికి అల్లూరి సీతారామ రాజు జిల్లా, అడ్డతీగల మండలము నుండి బదిలీపై ఆత్రేయపురం మండలమునకు డిప్యూటీ ఎంపిడిఓగా డి చిన్నఅబ్బులు విధుల్లో జాయిన్ అయినారు. ఎంపిడిఓ బికెఎస్ఎస్ వెంకట రామన్, మరియు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బికెఎస్ఎస్ వెంకట్ రామన్ కార్యాలయ సిబ్బంది, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆలమూరు : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా నడుస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా మండలంలోని చెముడులంకలో సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, సమస్యలు వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇస్తూ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ మన రాజ్యాంగాన్ని నూటికి నూరు శాతం అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 95 కేంద్ర ప్రభుత్వ పథకాలను నిలుపుదల చేస్తే, మా ప్రభుత్వం రూ.13 వేల కోట్లతో 70 పథకాలను పునర్దించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి చిన్న భిన్నంగా ఉన్నా గాడిలో పెట్టేందుకు, ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తన శక్తి యుక్తులను ధారబోస్తున్నారన్నారు. ఎన్నికల హామీలు అమలుతో పాటు అన్న క్యాంటీన్లు, దీపం పథకం ప్రారంభించామని, రూ.3 వేలు ఉన్న పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రూ. 1000 పెంచితే మా ప్రభుత్వం ఒకేసారి రూ. 1000 పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఒడి పేరుతో 45 లక్షల మంది విద్యార్థులకు రూ. 5 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది పిల్లలకు పదివేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున కూటమి నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో ఎదుట కార్మికుల నిరసన

విశాలాంధ్ర - అమలాపురం : ఎంప్లాయీస్ యూనియన్ అమలాపురం డిపో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలో ఉన్న డిపోలు వర్క్ షాప్‌లతో సహా 4,5 తేదీలలో రెండు రోజులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసనతో పాటు గేట్ మీటింగ్ జరపాలని ఆదేశించారు. అందులో భాగంగా మొదటి రోజు గ్యారేజీ గేటు వద్ద అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈ మీటింగ్‌కు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి మేడిది శ్రీనివాసరావు హాజరయ్యారు. డిపో సెక్రటరీ ఎస్ఎస్ వి గణేష్ మాట్లాడుతూ 1/2019 సర్క్యులర్ పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఎస్‌బిటి ఎస్ఆర్‌బిఎస్ బకాయిలు వడ్డీతో సహా చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలు చెల్లించాలని, గ్యారేజ్ జనరల్ ఆఫ్ యధావిధిగా కొనసాగించాలని, రోడ్ టెస్ట్ డ్యూటీ సమయంలో చేయాలని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సెక్యూరిటీ సిబ్బందికి ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఏడిది శ్రీనివాసరావు మాట్లాడుతూ సీసీఎస్ హెడ్‌ఆఫీస్‌లో ఉన్న బిల్డింగు మార్పు చేయకుండా కార్మికులకు అందుబాటులో ఉన్న హెడ్ ఆఫీస్‌లో కొనసాగించాలని, కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సీసీఎస్ ఆఫీసును హెడ్ ఆఫీస్ నుండి ఎనిమిది కిలోమీటర్లు దూరంలో ఉన్న కొత్త బిల్డింగ్‌లోకి మార్పు విధానాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రికల్ బస్సు ప్రైవేట్ వారికి అప్పగించకుండా ప్రభుత్వం వారే ఎలక్ట్రికల్ బస్సులు కొని ఆర్టీసీ సిబ్బందితో నడిపించాలని, 12వ పీఆర్సీ 2023 జూన్ నుంచి అవి వెంటనే కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలని కోరారు. ఈ మీటింగ్‌లో జిల్లా బాధ్యులు ఎండీవీ రజాక్ ఎన్ఆర్‌సిహెచ్ రావు భవాని, గ్యారేజీ సెక్రెటరీ శ్రీను, డిపో కమిటీ సభ్యులు రాంబాబు, రవి, కల్వకొలను ప్రసాద్, సత్తిరాజు, గ్యారేజీ సిబ్బంది, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యల మండలం కపిలేశ్వరపురం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : కపిలేశ్వరపురం మండలం అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గంలో ఎక్కువ విద్యుత్ సమస్యలు గల మండలం కపిలేశ్వరపురం మండలం అని ఎమ్ఎల్ఏ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. కపిలేశ్వరపురం మండలం వెదురుమూడి గ్రామంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద అధికారులు, వినియోగదారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో ఎమ్ఎల్ఏ వేగుళ్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారులు పలు సమస్యలను అధికారులు, ఎమ్ఎల్ఏ వేగుళ్ల దృష్టికి తీసుకొచ్చారు. మండలంలో నలుగురు లైన్ మెన్‌లు కొరత ఉందని విద్యుత్ అధికారులు ఎమ్ఎల్ఏ వేగుళ్లకు విన్నవించారు. లైన్‌మెన్‌లను వెంటనే భర్తీ చేయాలని రివ్యూ సమావేశంలో పాల్గొన్న ఎస్ఈ రాజేశ్వరికి వేగుళ్ల విజ్ఞప్తి చేశారు. నూతనంగా టేకి గ్రామానికి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు అయిందని వేగుళ్ల తెలిపారు. ఆధార్ లింక్ తప్పిదాలు వలన విద్యుత్ వాడకం యూనిట్లు ఎక్కువ నమోదు అయ్యి కొందరికి తల్లికివందనం సొమ్ములు జమకావడం లేదని ఎంపీపీ మేడిశెట్టి సత్య వేణి దుర్గారావు సమావేశంలో ప్రస్తావించారు. ఇటువంటి సమస్యలతో తమ కార్యాలయానికి వచ్చిన వారికి ఆధార్ లింక్ సరిచేస్తున్నాం అని ఏ ఈ సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రతీ మండల సర్వ సభ్య సమావేశానికి విద్యుత్ అధికారులు హాజరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఎంపీపీ సత్య వేణికి ఎస్ ఈ రాజేశ్వరి హామీ ఇచ్చారు. పీఎమ్ సోలార్‌గర్ పెట్టుకోవడం వలన విద్యుత్ వినియోగ దారులు విద్యుత్ ఉత్పత్తి దారులు అవుతారని ఎమ్ఎల్ఏ వేగుళ్ల అన్నారు. అనంతరం పిఎం సోలార్ గర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. గ్రామాల విద్యుత్ సమస్యలపై ఆయా గ్రామాల సర్పంచ్‌లు అధికారులకు వినతి పత్రాలు అందచేశారు. ఈ సమావేశంలో మాజీ డిసిఎమ్ఎస్ ఛైర్మన్ రెడ్డి ప్రసాద్, ఎంపీపీ సత్య వేణి దుర్గారావు, వైస్ ఎంపీపీ గుణ్ణం భాను ప్రసాద్, టీడీపీ శ్రేణులు పువ్వుల చిట్టి బాబు, పుత్సల శ్రీనివాస్, ఎస్ రాంజీ, డిఈ రత్నాలరావు, ఏడి శ్రీదర్, ఏఈ సత్యనారాయణ, అధిక సంఖ్యలో వినియోగదారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

ఘనంగా అల్లూరి జయంతి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి సీతారామ రాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపిడిఓ బికెఎస్ఎస్ వెంకట రామన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ డి చిన అబ్బులు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి రామ స్వరూప్, సీనియర్ సహాయకులు పి అనిల్ కుమార్, జూనియర్ సహాయకులు ఆర్ఎస్ ప్రత్యూష, టైపిస్ట్ పివిఎస్ ఆర్‌సిహెచ్ పురుషోత్తమ రావు, మరియు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - పెదపూడి : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలో రోజుకో గ్రామంలో ఎంపీడీవో కె నరేంద్రరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్‌రెడ్డి పర్యటిస్తూ తడిపొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం పెద్దాడలో ఎంపీడీవో, కైకవోలులో డిప్యూటీ ఎంపీడీవో ఇంటింటికి వెళ్లి చెత్త నుండి సంపద కేంద్రాలు ఎంత అవసరమో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే నరేంద్రరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే మండలంలోని పది గ్రామాల్లో ఈ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందన్నారు.

ఘనంగా వంగవీటి మోహనరంగా జయంతి

విశాలాంధ్ర - అమలాపురం : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు లంకలల్లెమ్మ గుడి సెంటర్ నందు జనసేన ముమ్మిడివరంటౌన్ అధ్యక్షులు కర్రా దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారీ కేక్‌కట్ చేసి అభిమానులకు పంచారు. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్‌లో సిబ్బంది ఏర్పాటు చేసిన పళ్ళు, పాలు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ముమ్మిడివరం అన్నక్యాంటీన్‌లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం సాయంత్రం సాయంత్రం భోజనం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో గోదశి నాగేశ్వరరావు, చెల్లిఅశోక్, తాడి జానకిరామ్, గుద్దటి విజయ్, దూడల స్వామి, పోలిశెట్టి కృష్ణ, యేడిద దొరబాబు, మాదాల పరంకుశం, చింతలపూడి పల్లంరాజు, మలపర్తి బాలకృష్ణ, విళ్ల వీరాస్వామి, వీరాశ్రీనివాస్, నిమ్మకాయల వీరబాబు, పాయసం సాయి, గణేశుల శ్రీను, రంగా అభిమానులు పాల్గొన్నారు.

రోశయ్య జయంతి

విశాలాంధ్ర - అమలాపురం : స్వర్గీయ కొణిజేటి రోశయ్య 93వ జయంతి సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో అమలాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘ పచ్చిగోళ్ళ జనార్దనరావు కళ్యాణమండపంలో రోశయ్య విగ్రహానికి శుక్రవారం ఉదయం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు వరదా సూరిబాబు మాట్లాడుతూ రోశయ్య సుదీర్ఘ కాలం పాటు రాజకీయాల్లో ఉండి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా, రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా పనిచేసిన అనుభవజ్ఞులన్నారు. అనంతరం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్య సంఘ కార్యవర్గం ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు వరదా సూరిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సింగంశెట్టి కుమార్, అమలాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘ అధ్యక్షుడు నంబూరి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి నంబూరి నరేష్, కోశాధికారి కొమ్మూరి వేంకటాచల ప్రసాద్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి జయంతి

విశాలాంధ్ర – పెద్దాపురం : బ్రిటిష్ సామ్రాజ్యంపై ఉక్కుపాదం మోపి ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు శుక్రవారం పెద్దాపురం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పెద్దాపురం ఆర్డీవో కె శ్రీరమణి అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో సిబ్బందితో కలిసి అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీరమణి మాట్లాడుతూ అల్లూరి విప్లవ పోరాటాలతో పేద ప్రజలకు ఎంతో మేలు చేకూర్చారన్నారు. ఈ కార్యక్రమంలో డిటీ భానుకుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తి ప్రధాత అల్లూరి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర – రాజమహేంద్రవరం : దేశం కోసం... దేశ ప్రజలకు స్వేచ్ఛ కోసం అతి చిన్న వయస్సులోనే ప్రాణాలర్పించిన గొప్ప పోరాట స్ఫూర్తి ప్రధాత అల్లూరి సీతారామరాజు అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని క్షత్రియ సేవా సమితి, క్షత్రియ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక జేఎన్ రోడ్డు రామాలయం సెంటర్‌లోని ఆయన విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటీషర్ల గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవ బాణం అల్లూరి... భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. కుల, వర్గ వివక్ష లేకుండా సమాజాన్ని ఏకం చేయడానికి అల్లూరి సీతారామరాజు జీవిత పాత్ర ఒక ఉదాహరణ అని అన్నారు. ఆయనను గిరిజన యోధుడిగా ఇప్పటికీ అందరూ స్మరించుకుంటున్నారని, అదే ఆయనకు నిజమైన గుర్తింపు అని, ఆయన అమరవీరులయ్యే వరకు గిరిజన సమాజ హక్కుల కోసం పోరాడుతూనే ఉన్నారన్నారు. అటువంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడి వారసత్వాన్ని గుర్తుంచుకోవడం మనందరి కర్తవ్యమన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం నిస్వార్థంగా, నిర్భయంగా పోరాడిన ఆయన స్ఫూర్తి ప్రతిబింబించేలా మన నగరంలోని కంబాల చెరువు వద్ద అల్లూరి... ఆయనతో కలిసి స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన ఆయన అనుచరుల ప్రతిమలను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. దాట్ల వెంకటపతిరాజు, దాట్ల భాస్కరరాజు, దంతులూరి సూర్య సుబ్బరాజు, శ్రీకన్య రాజు, కోసూరి చండీప్రియ, పేరిచర్ల సూర్యప్రభావతి, ఎస్ఎన్‌రాజు, దేశిరెడ్డి బలరామనాయుడు, రాజ్‌పుత్, మధు, వసధ రాజు, రిజిస్ట్రర్ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం

విశాలాంధ్ర – కాకినాడ రూరల్ : స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చూపిన ధైర్య సాహసాలు వెలకట్టలేనివి, ఆయన అందించిన స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం నిలుస్తుందుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామ రాజు జయంతి సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమం, సీతారామరాజు స్మారక కళా వేదిక ఆధ్వర్యంలో కాకినాడ నాగమల్లితోట జంక్షన్‌వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం ఇతర జిల్లా అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలలో స్వాతంత్ర కాంక్షను రగిలించడంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు కీలక పాత్ర పోషించారన్నారు. భారతదేశంలో బ్రిటీష్ వారు చేస్తున్న దోపిడిపై గిరిజన ప్రజల్లో చైతన్యం రగిలించడంలో విశేష కృషి చేసిన సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని ఆయన కొనియాడారు. గిరిజన ప్రజలు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరికి ఆయన ధైర్య సాహసాలు స్ఫూర్తిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ..అల్లూరి సీతారామరాజు స్వతంత్ర పోరాటంలో గిరిజనులపై బ్రిటీషర్లు చేస్తున్న దౌర్జన్యాలపై పెద్ద ఎత్తున తిరుగుబాటు చేశారన్నారు. తన పోరాటపటిమతో తెల్లవారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో అల్లూరి సీతారామరాజు స్మృతి వనం ఏర్పాటుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంపీసానా సతీష్ బాబు తెలిపారు. ఈకార్యక్రమంలో డీటీడబ్ల్యూవో ఎన్ నాగమల్లేశ్వర రావు, సెట్రాజ్ సీఈవో మల్లికార్జునరావు, అల్లూరి సీతారామరాజు స్మారక కళా వేదిక ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి జీవితం స్ఫూర్తిదాయకం : పాకా

విశాలాంధ్ర -భీమవరం: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిదాయక జీవితం అందరికి ఆదర్శమని, వారి త్యాగాలను తప్పక స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం భీమవరం అల్లూరి స్మృతి వనం 30 అడుగుల కాంస్య విగ్రహం వద్ద, అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం వద్ద మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు సేవాసమితి అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు, ఇతర సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్, కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు. మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మీ, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ సమయంలో జరిగినటువంటి అనేక పోరాటాలకు సంబంధించి స్మరించుకునే వారిలో అల్లూరి మొదటి వరుసలో ఉంటారన్నారు. అల్లూరి సీతారామరాజు యొక్క విగ్రహ ఆవిష్కరణ ప్రధాని నరేంద్ర మోదీ చేతులమీదుగా ఇటీవల మన భీమవరంలో ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ మాట్లాడుతూ అల్లూరి మనందరికి ఒక ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం శాసనసభ్యులు, పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, తదితరులు అల్లూరి స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని కొనియాడారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్ వి.భీమారావు, భీమవరం ఆర్డీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, ఏఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, అల్లూరి సీతారామరాజు సేవాసమితి అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు, ఉపాధ్యక్షులు ఉద్దరాజు వేణుగోపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి: చలసాని

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: ఈనెల తొమ్మిదన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ నాయకులు ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం స్థానిక పెద్ద గాంధీ బొమ్మ సెంటర్లో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఏఐటీయూసీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, అలాగే కనీస వేతనం రూ.35 వేలు సాధనకై దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెను సంఘటిత, అసంఘటిత కార్మికులు, స్కీం వర్కర్లు, ప్రజలు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలన్నారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను, లేబర్ కోడ్లగా మార్చి పెట్టుబడుదారులకు కార్మిక శ్రమను దోచిపెడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణ ఆపాలన్నారు. అలాగే పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, 12వ పీఆర్సీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశానికి వెన్నెముకగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని రాజకీయ, ఆర్థిక మిత్రులైన అదానీ, అంబానీలో కట్టబెడుతున్నారన్నారు. దేశంలో కోట్లాదిమంది అసంఘటిత కార్మికులు, స్కీం వర్కర్లు, కనీస వేతనాలకు దూరంగా ఉండి కష్టపడి శ్రమ చేస్తున్నారని ప్రభుత్వ రంగ సంస్థల్లో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. అలాంటివారికి వేతనాలు పెంచడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు పాటుపడాలన్నారు కార్మికులు ప్రజలు ఏకమై ప్రభుత్వంపై పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పుల్లారావు, నాయకులు కే కృష్ణ, కే రామ్మూర్తి, అప్పలస్వామి, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, పోలినాయుడు, రామకృష్ణ, బాలాజీ, రాంబాబు, క్రాంతి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర – ఆలమూరు : గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలన్నీ త్వరలోనే పరిష్కరిస్తామని ఏపీ ఈపీడీసీఎల్ అమలాపురం సూపరిండెంట్ ఇంజనీర్ బి రాజేశ్వరి తెలిపారు. శుక్రవారం ఆలమూరు విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార సమావేశంలో ఆమె పాల్గొన్నారు. సమావేశానికి 18 గ్రామాల నుంచి నాయకులు, ప్రజలు హాజరయ్యారు. వీరంతా విద్యుత్ శాఖ పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలమూరు ఏఎంసీ మాజీ చైర్మన్ ఈదల నల్ల బాబు మాట్లాడుతూ ఛార్జ్ తీసుకున్న 24 గంటల్లోనే సూపరిండెంట్ ఇంజనీర్ ఆలమూరులో సమావేశం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబులో వోల్టేజి సమస్య, సిబ్బంది కొరతపై విద్యుత్ అధికారులను నిలదీశారు. పెదపల్ల సర్పంచ్ ఏడిద సత్యశ్రీ మెహెర్, తెలుగుదేశం నాయకులు నామాల వెంకటేష్ తదితరులు తమ గ్రామంలో ట్రాన్స్ ర్మర్లు ఏర్పాటు చేయాలని, గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న ఐరన్ పోల్స్ స్థానంలో సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను కోరారు. మడికి తెలుగుదేశం నాయకులు గ్రామంలో లో వోల్టేజి సమస్య పరిష్కారం, విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై వినతి పత్రం అందజేశారు. సంధిపూడి జనసేన నాయకులు తోట వెంకటేశ్వర్లు తదితరులు తమ గ్రామంలో లో వోల్టేజి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు, ప్రజల నుంచి తమ వద్దకు పలు సమస్యలపై 27 వినతి పత్రాలు అందినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. త్వరలోనే వీటిని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో రామచంద్రాపురం ఈఈ కె రత్నాలరావు, మండపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, ఆలమూరు ఏఈ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర గవర్నర్‌కు స్వాగతం

విశాలాంధ్ర – కాకినాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, గౌరవనీయులు ఎస్ అబ్దుల్ నజీర్‌కి హెలిపాడ్ వద్ద స్వాగతం పలికిన కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్, శుక్రవారం కాకినాడ సందలి జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ 11వ స్నాతకోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌ని కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్ హెలిప్యాడ్ వద్ద జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్,, పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం కాకినాడ JNTUకు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ అతిథి గృహం వద్ద పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎస్పీ పున్నారు.

Andhra Hospitals
(Eluru) Pvt. Ltd.
23A-8-8, Bendapudivari Street,
R.R.Peta, ELURU - 534 002.
Ph : 08812-222272, 73, 74,
Cell : 8466998585

DR. P.V RAMANA MURTHY
M.S., FRCS(UK), FMAS, FIAGES
Managing Director
MEDICAL & HEALTH
AP State Government Employees can avail
Medical Reimbursement facility
at Andhra Hospitals, Eluru
మా హాస్పటల్‌నందు Dr. NTR వైద్యసేవ, E.H.S. మరియు
అన్ని ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీల నగదు రహిత (క్యాష్‌లెస్)
వైద్యసేవలు కలవు.
Contact : 08812 - 222272, 73, 74
cell : 8466998585